మహిళల అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జీలుగుమిల్లిలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): మహిళల అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మూడో విడత ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం మంగళవారం జీలుగుమిల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. మండలంలోని 580 డ్వాక్రా గ్రూపుల్లోని 5,802 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3.12 కోట్ల చెక్కును ఎమ్మెల్యే బాలరాజు అందజేశారు. సంక్షేమ పథకాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

జీలుగుమిల్లిలో సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వేసవికాలంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, సర్పంచ్ సిర్రి జగదాంబ, తహసీల్దార్ జి.ఏలీషా, ఎంపీడీఓ కేఎం మంగతయారు, వెలుగు ఏపీడీ ఎం.నాగేశ్వరరావు, ఏపీఎం ఎ.రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, బోదా శ్రీనివాసరెడ్డి, చందా ప్రసాద్, గంటసాల గాంధీ, వనమా రామకృష్ణ, కక్కిరాల రాము, బి.ప్రేమ్ కుమార్, చిట్టిబొమ్మ శ్రీను, సున్నం సురేష్, మాజీ సర్పంచ్ మొడియం రామచంద్రరావు, మాజీ ఉప సర్పంచ్‌లు కొప్పుల సత్యనారాయణ, బొంతు రవితేజ, కొప్పుల రాంపండు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దాం



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ప్రచార కిట్లు అందజేస్తున్న నాయకులు



అంకాలంపాడులో ప్రసార సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

చింతలపూడి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సచివాలయ సారథులు, గృహ సారథులు కృషి చేయాలని నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక కేంద్ర కార్యాలయంలో మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఈనెల 7వ తేదీ నుంచి అన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కాంతారావు, ఏఎంసీ డైరెక్టర్ ఎం.ఇమ్మానియేలు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎం.దిలీప్, సొసైటీ చైర్మన్ ఎ.సుబ్బారావు, కె.ఎలియ, వై.కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంను చేద్దాం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి మండలం గణిజర్ల, మల్లాయగూడెం, యండపల్లి, రాఘవాపురం గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. గృహసారథులు, వలంటీర్లతో సమన్వయం చేసుకుని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

175 సీట్లు సాధించేలా కృషి చేయాలి

జంగారెడ్డిగూడెం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 సీట్లు సాధించేలా వలంటీర్, గృహసారథులంతా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు అన్నారు. జంగారెడ్డిగూడెం సచివాలయాల పరిధిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చంద్రరావు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపకు చేరేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. విధి విధానాలపై అవగాహన కల్పించారు. 6, 7, 8, 9, 10 సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ కంచర్ల వాసవి రత్నం, కన్వీనర్లు కాసర తులసి రెడ్డి, బూరుగు రవికుమార్, మాకిన పోయిన మురళి, దున్న బుజ్జి, కటారి వాసు, లోకవరపు వెంకటేశ్వరరావు, వందనపు వెంకటేశ్వరరావు, సుంకర నాగదేవి, బత్తిని చిన్న, కనుమూరి లావణ్య, బూరుగుపల్లి సూరిబాబు, కౌన్సిలర్లు కంచర్ల గీత, తడికమల్ల మురళి, చిటికెల అచ్యుతు రామయ్య, అయినాల రమణమూర్తి, నీకూరి కిషోర్, అర్బన్ సచివాలయాల అధ్యక్షులు చనమాల శ్రీనివాస్, ఏలూరు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, యూత్ నాయకుడు కల్యాణ వర్మ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

కామవరపుకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ డైరెక్టర్ పండు జగదీష్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామవరపుకోట మండలం అంకాలంపాడు గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ సర్పంచ్ చొక్కా స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో ప్రసార సామగ్రి అందజేశారు. జగదీష్ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందజేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ నానాది సాగర్, మండల సచివాలయాల టౌన్ కన్వీనర్ షేక్ మీరా సాహెబ్, అంకాలంపాడు సచివాలయ కన్వీనర్ కరుటూరు బాలస్వామి, ఉప సర్పంచ్ కేసరి శ్రీహరిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మోరంపూడి సత్యనారాయణ, నాగళ్ల సీతారాంబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించాలి



న్యాయవాదులను సత్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: కొత్తగా వృత్తిలో ప్రవేశించిన న్యాయవాదులకు అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి అన్నారు. ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన పీఎస్ఆర్‌కే లక్ష్మణరావు, గన్నమని శేఖర్, పీవీ కృష్ణారెడ్డి, ఎన్‌వీబీఎల్ ఆచారిలు బార్ అసోసియేషన్‌కు బహూకరించిన వాటర్ కూలర్, టీవీలను న్యాయమూర్తులు ఆర్.వరలక్ష్మి, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.రాజేశ్వరి తేజస్వి మంగళవారం బార్ అసోసియేషన్ హాల్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఇరువురు న్యాయమూర్తులను, ప్రభుత్వ న్యాయవాది శ్యామలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు తల్లాడి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఏవీవీ భువనేశ్వరి, సహాయ కార్యదర్శి తామా రఘురామ్, లైబ్రరీ కార్యదర్శి వి.రత్నరాజు, క్రీడాకార్యదర్శి పాశం సాయిప్రతాప్, మహిళా కార్యదర్శి బి.లతాకుమారి, న్యాయవాదులు పాల్గొన్నారు.

విధుల బహిష్కరణ

దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో న్యాయవాద పరిరక్షణ చట్టం అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో హత్యకు గురైన న్యాయవాది వీరేంద్ర నర్వాల్, రాజమండ్రి పోలీసుల దాడిలో గాయపడిన న్యాయవాది దుగ్గిరాల సుభాష్‌కు సంఘీభావంగా జంగారెడ్డిగూడెంలో బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విధులు బహిష్కరించారు.

పాడి పశువులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



రామన్నగూడెంలో ఆవుకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న పశు వైద్యాధికారులు

ద్వారకాతిరుమల: పాడి పశువుల పోషణ పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే, ఆశించిన మేర ఆదాయం లభిస్తుందని ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.నెహ్రూబాబు అన్నారు. ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామంలో మంగళవారం పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అంగర సురేష్, మరికొందరు వైద్యులు 810 పశువులకు ఈ టీకాలు వేశారు. అనంతరం పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో పశు పోషణలో మెళకువలు, పశువులు తిరిగి పొర్లకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నెహ్రూబాబు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.గోవిందరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ ఇక్కుర్తి సాయిరమేష్, పశు వైద్యాధికారులు రమేష్, హరికృష్ణ, యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు, గోపాలమిత్రలు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ స్థల ఆక్రమణపై ఫిర్యాదు

కొయ్యలగూడెం: ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణపై స్థానికులు తహసీల్దార్ పాశం నాగమణికి ఫిర్యాదు చేశారు. కొయ్యలగూడెం సమీపంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న బ్రహ్మాల కాలనీ వద్ద ఆక్రమణ స్థలాన్ని చెరువు మట్టితో చదును చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న అంతర్గత రోడ్డు ఆక్రమణకు గురవుతోందని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలకు సామగ్రి తీసుకురాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణను అరికట్టాలని కోరారు. వీరిలో కోసూరి కిరణ్ కుమార్, ఎంసతీష్, ఎస్.ప్రసాద్, జి.ప్రసాద్, జి.సూర్యనారాయణ, జి.శ్రీనివాసరావు, సింహాద్రి వెంకటరమణ, సింహాద్రి ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రంలో ఆలయ శుభ్రత

250 మంది సేవకులతో కార్యక్రమం



కొండపైన ఘాట్ రోడ్ లో శుభ్రం చేస్తున్న సేవకులు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలో శ్రీ భ్రమరాంబిక సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా దేవాలయ పరిసరాలు, కల్యాణకట్ట, గోసంరక్షణశాల క్యూలైన్లు, మండపాలు, దేవతామూర్తుల విగ్రహాలు, పూజ సామగ్రితో పాటు, పలు ప్రాంతాలను ఊడ్చి, కడిగి శుభ్రం చేశారు. అలాగే చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక సేవాసమితి, శ్రీ వద్దిపర్తి పద్మాకర్‌కు చెందిన గుడి–బడి శిష్య బృందం, తమిళనాడుకు చెందిన జగద్గురు సేవా బృందం వారు సుమారు 250 మంది పాల్గొన్నారు. వీరందరికీ దేవస్థానం అధికారులు స్వామి వారి ప్రత్యేక దర్శనంతో పాటు, ప్రసాదాలను అందజేశారు. అలాగే వసతి సౌకర్యాన్ని కల్పించారు. ఆలయ శుభ్రత కార్యక్రమం బుధవారం సైతం క్షేత్రంలో జరుగుతుందని శ్రీభ్రమరాంబిక సేవా సమితి అధ్యక్షురాలు ఎంవీఎస్ మహాలక్ష్మి తెలిపారు. గత ఏడేళ్లుగా తాము ఈ దేవస్థానంలో సేవ, హుండీ సేవను చేస్తున్నామని, ఆలయ శుభ్రతను కొత్తగా చేపట్టినట్టు చెప్పారు. ఇప్పటికే ఈ సేవను శ్రీశైలం క్షేత్రంలో నిర్వహించామని, ఇప్పుడు ఇక్కడ చేస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కార్యక్రమాలు



పోషణ్ పక్వాడ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సాయిబాల పద్మ

జంగారెడ్డిగూడెం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తోన్న కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయని స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి చిన్నారి, బాలింత, గర్భిణులు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం జగన్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఏటా పోషణ ఆవశ్యకతను తెలిజేసేలా పోషణ్ పక్వాడ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులకు బాలామృతం, పాలు, గుడ్లు, గర్భిణులకు, బాలింతలకు ఐరన్, వివిధ రకాల విటమిన్లు అందించేలా పోషకారం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, నేకూరి కిషోర్, కోఆప్షన్ షేక్ ఫర్వీన్, మంగతాయారు, సీడీపీఓ బ్యూలా, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో పింఛన్ల పంపిణీ



దివ్యాంగుడికి పింఛన్ సొమ్ము అందిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు



4వ వార్డులో పింఛన్ అందిస్తున్న చిప్పాడ వెంకన్న

జంగారెడ్డిగూడెం: పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 13వ వార్డులో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు పాల్గొని వృద్ధులకు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పింఛన్ సొమ్ము తీసుకోవాలంటే పడిగాపులు పడాల్సి వచ్చేదని, నేడు ఒకటో తేదీనే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది వృద్ధుల వద్దకు వెళ్లి పింఛన్ అందజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వలంటీర్లు సాయిరాం, జగన్నాథరావు, రెహమాన్, శ్రావణి, ప్రత్యూష, కీర్తి, ఉషారాణి, శ్యామల, గృహసారథులు ఒ.హాస్సేన్, ఎం.సురేష్, జీలుగులమ్మ, నాయకులు మానికల బ్రహ్మానందం, గూడపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా నగర్ కాలనీలో..

సచివాలయ కన్వీనర్ చనమాల శ్రీనివాస్, పి.సరస్వతి దేవి పర్యవేక్షణలో గృహసారథులు, వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు. సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, ఉండ్రాజవరపు శ్యామల, చల్లపల్లి కనకారావు, చిప్పాడ నాగ కుమారి, తాడి చిన్నారి, కావేటి భర్త, కూనపాము పండు, రెబ్బ రంగమ్మ, మాచవరపు నగేంద్ర, సుంకర లక్ష్మి పాల్గొన్నారు.

మార్కెట్ ఆశీలు, కబేళా పాటల ఖరారు

జంగారెడ్డిగూడెం: స్థానిక పురపాలక సంఘ రెవెన్యూ విభాగానికి చెందిన 2023–24 సంవత్సరం మార్కెట్ ఆశీలు గంగ్రోతు బాల వెంకటేష్, కబేళ పాట ప్రసాద్ దక్కించుకున్నట్టు కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. వారికి గెజిట్ రేట్ల ప్రకారం శిస్తుల వసూలకు అనుమతిచ్చినట్టు చెప్పారు.

ఎంఆర్‌పీఎస్ కో ఇన్‌చార్జిగా అభిలాష్ దున్నా

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం కామయ్యపాలానికి చెందిన అభిలాష్ దున్నాను ఎంఆర్‌పీఎస్ జీలుగుమిల్లి కో ఇన్‌చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోకన్వీనర్ విషంపల్లి సిద్దూ తెలిపారు. కామయ్యపాలెంలో కంభంపాటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిద్దూ మాట్లాడారు. ఈ నెల 7న తిరుపతిలో నిర్వహించే ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కుట్టుమెషీన్ల పంపిణీ

పోలవరం రూరల్: పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో ఆరు నెలల పాటు శిక్షణకు ఇచ్చి మహిళలకు కుట్టుమెషీన్లను మంగళవారం అందజేశారు. ముక్తి టైలరింగ్ స్కూల్ కేరళకు చెందిన సభ్యులు ఆరు నెలల పాటు 10 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చారు. కుట్టు మెషీన్లు, సర్టిఫికెట్లను ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి వారికి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, పాస్టర్ బినుజాన్, పాస్టర్ షాలోమ్ శ్రీనివాస్, పెంతుకోస్తు హెల్పింగ్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ పెరిమిజ్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నసమారాధన

జంగారెడ్డిగూడెం: స్థానిక అశ్వారావుపేట రోడ్ సు బ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మంగళవారం దాతల సహకారం, భక్తుల విరాళాలతో అన్నప్రసాద వితరణ చేస్తున్నట్టు చెప్పారు. ఈ వారం విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట మండలానికి చెందిన చిక్కాల శ్రీవెంకట రామారావు కుటుంబ సభ్యులు ఆర్థిక వితరణ చేసినట్టు తెలిపారు. స్థానిక ఏఎస్సై సంపత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

డ్రెయిన్ల ప్రక్షాళన చేయాలి

కొయ్యలగూడెం: బయ్యన్నగూడెం గ్రామంలోని డ్రెయినేజీలు పూడిక తీయకపోవడంతో మురుగు నీరు పారక దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అనారోగ్యాలకు గురి అవుతున్నామని, పిల్లలు వాంతులు చేసుకొని హాస్పటళ్ల పాలు అవుతున్నారని వాపోయారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారం రోజుల్లో డ్రెయినేజీల ప్రక్షాళన చేయాలని ఆదేశాలు జారీ చేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ పాలకవర్గం స్పందించి డ్రెయినేజీల ప్రక్షాళన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన



వేగవరంలో మాట్లాడుతున్న కన్వీనర్ పార్థసారథి

జంగారెడ్డిగూడెం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని జంగారెడ్డిగూడెం మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరం, శ్రీనివాసపురం, మైసన్నగూడెం, తాడువాయి, ఎ.పోలవరం సచివాలయాల్లో మంగళవారం నిర్వహించిన సమావేశాలకు పార్థసారధి హాజరయ్యారు. ఈనెల 7 నుంచి నిర్వహించే నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమంపై కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులకు సచివాలయాల మండల కన్వీనర్ పార్థశారధి దిశా నిర్దేశం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



పుస్తకాలను అందజేస్తున్న సర్పంచ్ కేశవరావు

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు గ్రంథాలయ అభివృద్ధికి ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు రూ.10 వేల విలువ గల కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, పీజీ ఎంట్రన్స్, బీఎడ్ ఎంట్రెన్స్, మూర్తిమత్వం, నాయకత్వ లక్షణాలు, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావును ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ కె.విజయబాబు, అధ్యాపకులు కె.రవీంద్రబాబు, ఎం.మల్లేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, ఎం.రామ్మోహన్‌రావు, వి.శ్రీనివాస్, డి.మల్లేష్, ఎ.హర్షవర్ధిని, నజ్మా, ఆఫీస్ సిబ్బంది చంద్రమోహన్, అన్నపూర్ణమ్మ, రత్న సిరిలో, కుమార్ రాజా పాల్గొన్నారు.

అశ్వవాహనంపై అయ్యప్ప



అయ్యప్ప స్వామి వారు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి గ్రామోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. గురవాయిగూడెం, జంగారెడ్డిగూడెం పురవీధుల్లో అశ్వవాహనంపై స్వామి వార్ని ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

క్లుప్తంగా

మద్ది ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



మద్దిక్షేత్రంలో స్వామి ఉత్సవ మూర్తితో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదాంతం వెంకటాచార్యులు స్వామి వారికి తమలపాకులతో పూజలు చేశారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులను సమర్పించుకున్నారు. ఒక రోజు ఆదాయం రూ.1,05,661 వచ్చిందని, 1200 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యపై విస్తృత ప్రచారం



యర్రంపేట అంగన్‌వాడీ కేంద్రంలో ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: మిషన్ వాత్సల్య పథకం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం యర్రంపేట గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లను ఎంపీటీసీ నారా అన్నపూర్ణాదేవి, మాజీ సర్పంచ్ బండెల జయమ్మతో కలిసి ఆమె పరిశీలించారు. మిషన్ వాత్సల్య పథకానికి తల్లిదండ్రులు లేని అనాథలు లేదా తల్లిదండ్రులలో ఏ ఒక్కరు లేకపోయినా, భర్త నుంచి విడిపోయి పిల్లలతో జీవిస్తున్న భార్యకు 18 సంవత్సరాల్లోపు బాల బాలికలు అర్హులన్నారు. నెలకు రూ.4 వేలు చొప్పున వారి బ్యాంక్ అకౌంట్లకు నగదు జమవుతుందని చెప్పారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



మొక్కజొన్నను పరిశీలిస్తున్న తహసీల్దార్

పోలవరం రూరల్: పోలవరం మండలంలో ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను తహసీల్దార్ బి.సుమతి పరిశీలించారు. రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయానికి వచ్చి మొక్కజొన్న పంటల పరిస్థితిని వివరించారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టామని, 15 నుంచి నెల రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలకు మొక్కజొన్న చేలు పూర్తిగా నేలమట్టమయ్యాయని వాపోయారు. మొక్కజొన్న చేలను పరిశీలించిన తహసీల్దార్ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామచంద్రరాజు

జంగారెడ్డిగూడెం: భార్య వరలక్ష్మి జ్ఞాపకార్థం జంగారెడ్డిగూడెంకు చెందిన పాల వ్యాపారి గండికోట బాబి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కౌన్సిలర్ నంబూరి రామచంద్ర రాజు ప్రారంభించారు. చల్లని మజ్జిగ బాటసారులకు వితరణ చేశారు. వాసు, భరత్, బుజ్జి, కానూరి గంగాధరరావు, నాగసూరి వసంత్ కుమార్, చిట్టెమ్మ, కొమ్మసాని రవీంద్ర రెడ్డి, ముప్పిసీడు నాగేశ్వరరావు, చిట్లూరి వెంకటేశ్వరరావు, వెలగల సత్యనారాయణ, మాడ ప్రవీణ్, శ్రీరామారావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కౌలు రైతు మృతి



ఆంజనేయులు మృతదేహం

కొయ్యలగూడెం: వేదాంతపురం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై పొగాకు కౌలు రైతు మృతి చెందాడు. గ్రామానికి చెందిన దారం ఆంజనేయులు (35) సోమవారం రాత్రి తన ఇంట్లోని ఓ గదిలో పొగాకు కావు వేస్తుండగా పైన సీలింగ్ ఫ్యాన్‌కు చేయి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై పడిపోయాడు. గదిలో కావు వేస్తున్న సమయంలో చెమట పట్టి తడిసిన దుస్తులతో ఉండటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అతనిని తరలించగా అప్పటికే ఆంజనేయులు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆంజనేయులు మూడెకరాలు కౌలుకు తీసుకుని పొగాకు సాగు చేస్తున్నాడు. ఆయన మృతితో భార్య, ఇద్దరు పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీజే విష్ణువర్ధన్ చెప్పారు.